కథానిక:



జమా - ఖర్చా

శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ

శర్మ హఠాత్తుగా ఒక తెలివైన పనిచేశాడు.

నిజంగా వాడి కావూనా ఇట్టిందు కనాలె! బహుశా ఎవ్వరూ క్రొత్తగా యింత తెలివిగా ఆలోచించరు. ఛా! ఛా! వాళ్ల కసలు వుత్సాహంలో యుంటూ వెనుకా తెలిసి ఏడుస్తుందనా? అబ్బే - వాళ్ళమా టుచ్చుకుని ఏంతంటే అంతని వ్యవహరిస్తరుగా! మంచీ - చెడా - కష్టమూ-సుఖమూ వయస్సులో ఏం తెలుస్తాయి గనుకే సంపాదనంతా అయిన్ది ఆకుల్లోను - కానిది కంచాల్లోను.

ఈ పాంతు చెల్లారుతూన్నదనగానే ఒకరి వెంట ఒకరు చొప్పున పుట్టుకొస్తారాయే - సెల్లు సెట్లుగా ఆప్పు డిహ ఎర్ని యాచించడమా 'పిల్లల చదువులకి, కట్నాలకి, పెళ్ళిళ్ళకి' అంటూ యీ భారాన్ని మొయ్యలేక చివరకు కార్యం మరామత్తులకు అప్పుకి బయలుదేరటం. లేదా యీలోగా పెళ్ళాం మనసుపడి చేయించుకున్న నగ లేమన్నావుంటే 'అమ్మో - తాకట్టు పెట్టో' శుభకార్యం అయిం దనిపించి,ఆపిమ్మట ఆజన్మాంతమూ యింట్లో తిట్లూ-చీవాట్లు వాళ్ల చేత తింటూవుండటం. యిదంతా చిన్నటన మప్పుడు అజాగ్రత్తగా వ్యవహరించటంవల్ల - సంపాదనలో కొంతన్నా వెనకేసుకుని వుండక పోవటంవల్ల వచ్చే అభాంద్రాలు. ముందు ముందు తినూ పెద్ద సంసారికాబోతున్నాడు శర్మ ఏమన్నా తెలివితక్కువమనిషా? కొంత డబ్బు ఎల్లానో వెన కెయ్యకపోతే ముందుముందు పుట్టేపిల్లల చదువులూ, సంపన్నాలూ సాగేట్లా? ఒకవేళ ఎల్లాగో పుడతారయ్యా-పుట్టే పిల్లలంతా మగపిల లేఅవుతారని నమ్మకం ఏమిటి తనకు? ఒకవేళ ఆడపిల్ల లెక్కువగా కన్నదనకో భార్య. అప్పుడేనా తనేగా వాళ్లకు పెండ్లిండ్లు, పేరంటాలు చేయించవలసింది? అందులో యీ ఆడపిల్లలున్నారే వాళ్లు ముస్తాబయితే చూడ్డానికి చీలకల్ల మహా చక్కగా వుంటారుగాని! వీళ్ల జాకెట్లకూ, చీరలకూ, పరికిణీలకూ, చొక్కాలకూ దేశమంతా దోచి తెచ్చి యింట్లోపడేసేవాడకన్నా సామర్థ్యం చాలదు

అటువంటప్పుడు తనో - నిన్న మొన్న ఉద్యోగంలో చేరిన గుమాస్తాయేగా. మగపెళ్ళవలన్నారూ! గోచీగుడ్డ పెట్టకుననా బ్రతగ్గలరు ఆడపిల్లలతో అట్లా ఎట్లా? తలన్నా తాకట్టు పెట్టి గాజులు - నెవులకు లోలాకులు-మక్కుపుడక - పెళ్ళో కడన్నా - కాళ్లకు పట్టాలూ' చేయించందే నిలువనిస్తారా ఏమన్నానా!

నడుస్తూనే ఊపిస్తూ 'శర్మ' వెయ్యిదేవుళ్లకు మనస్సులో మక్కుకున్నాడు, 'ఒకవేళ యిస్తే భగవంతుడా! మగపిల్లల్నే యియ్యిగాని ఎక్కువమంది ఆడపిల్లల్నొద్దు నాకు' అని.

ఇవన్నీ అతను మనస్సులో అనుకున్న వేగాని బైటకంటే ఎక్కడ పెళ్ళాం తాటాకులు కడ్తుందో అన్న భయంలేకపోలేదు మానవుడిలో

అదే లేకపోతే 'శర్మ' వూహలకు పట్టపగ్గాలుండేవా? ప్రపంచం ఆగేదా?

శర్మకూడా జాతకరీత్యా మంచి అదృష్టవంతుడే ఎంత అదృష్టవంతుడు కాకపోతే పెళ్ళాం కాపరానికి రావటం, యిచ్చిన 'బియ్యే' పరీక్షలో రీగ్గా ప్యాసుకావటం, వెంటనే వుద్యోగం దొరకటం ఒక్కమాటు సంభవిస్తుంది ఇదంతా అదృష్టంకాక యింకేమనాలి? తన కళ్లతో తనే చూస్తున్నాడాయె. ఫస్టు క్లాసుల్లో ప్యాసయ్యే తెలివితేటలిచ్చిన మనుష్యులకికూడా వుద్యోగాలు దొరకటం లేదు. అందులో బ్రాహ్మడు—

గనుకే 'శర్మ' యిప్పట్నుంచీ పొదుపుగా-వ్యవహరించి సాంసారికజీవనంలో ఆర్థిక విషయం ఒక సమస్య గాకుండా కట్టుదిట్టం చెయ్యాలనుకున్నాడు. శర్మ ఒక పని యిట్లా చెయ్యాలనుకుంటే అట్లా తప్పకుండా చేసి తీరుతాడు.

అందులో శర్మ బియ్యేలో విశేషంగా అర్థశాస్త్రంలో కృషిచేసివున్నాడాయె! సామాన్యంగా అందరూ డబ్బునగూర్చి అర్థం చేసుకునేది వేరు. శర్మ తెలుసుకున్నది వేరు ఎందువల్లనంటే శాస్త్రోక్తంగా కొన్ని కొన్ని సూత్రాలమీద డబ్బును విభజించి ఖర్చుపెట్టినట్లయితే - ఆ లెక్కన ఒకనెల ఓపికపడితే ముందునెలకు 'బడ్జటు'ను తయారుచెయ్యవచ్చు. జీవితావసరాలకు చేసే ఖర్చులు-సుఖం నిమిత్తం ఏర్పడే ఖర్చులు - విలాసద్రవ్యాలకోసం చేసే ఖర్చులు - యీ మూడుమార్గాలద్వారానే డబ్బు వెచ్చింపబడుతుంది. అందులో కొన్ని తొగ్గించుకుంటే కొంత వెనకకు వెయ్యవచ్చు. అట్లా పెరిగిన మొత్తం భవిష్యత్తులో సంభవించే ఖర్చుల్ని ఎదుర్కొనడానికి తోడ్పడుతుంది. పరే యీ ఆలోచన బాగానేవుంది. ఇందుకు తను వక్కడూ ప్రయత్నించి లాభం లేదు. ఎందువల్లనంటే ఎద్దు ఎండకు, లాగితే, దున్న నీడకు లాగుతుంది. తన భార్యయొక్క పూర్తి సహకారం లేనిదే- యీ వుద్యమం రాణించదు

యిదంతా యిన్ని యేండ్లు కాలేజీలకు వేలకొద్దీ పోసినమీదట ఆర్జించిన విద్యత్తే.. యిది ఒకటి రెండు పాడిమాటల్లో చెబితే యిల్లాలి కర్థమవుతుందా? అర్థం అయినా కాకపోయినా భారత నారీమణియొక్క పవిత్రధర్మం ఏదైతే వుందో దానిప్రకారం ఆవిడనువ్వు గోతిలో వురకమంటే వురకాలి! చావమంటే! చావాలి! అంత కష్టమైనపనికా దనకోండి యిది.

శర్మ యీవిధంగా ఆలోచించే హఠాత్తుగా ఒక తెలివైన పని చేశాడు. ఆఫీసునుంచి వచ్చేటప్పుడు లెడ్జరు కాగితాల్లో ఒకచిన్న అకౌంటు పుస్తకం తయారుచేసి తీసుకొచ్చాడు. తేలికైతే తెచ్చాడుకాని యీక్రొత్త కార్యక్రమానికి ఆవిడ వప్పుకోద్దూ! రావటం రావటం మనస్సులో ఒక చిన్న రిహార్సలు వేసుకొని యిల్లాలికి ఎట్లా అకౌంటు వ్రాయటమో తెలియజెప్పా లనుకున్నాడు. తన్ని మిత్రం నూడురోజులుగా కాలేజీ లైబ్రెరీలో 'బాట్లీబోయ్' - అడ్వాన్సుడు అకౌంటింగు' పుస్తకమంతా ఒక్కమాటు క్షుణ్ణంగా వల్లెవేసి-పాయింట్లు ముఖ్యమైనవి వ్రాసుకు నొచ్చాడు.

అకౌంటు పుస్తకంలో 'జమ - ఖర్చు'కి రెండు గడ్లు ప్రత్యేకంగా గీసి వుంటాయి. మొట్టమొదట ఆ రూళ్లను వాటి ప్రాముఖ్యతను గూర్చి విపులంగా బోధపర్చినమీదట డబ్బువస్తే ఏం చెయ్యాలి - ఖర్చయితే ఏం చెయ్యాలి అన్నది తెలియపరిస్తే చాలు. కర్తవ్యం వెర వేరుతుంది.

భోజనాలు పూర్తికావటం 'శర్మ' లలలల్లల్లా అంటూ హుషారుగా పచార్లుచేస్తూ తొందర పెడుతున్నాడు భార్యను వెంటనే తెవుల్చుకు రమ్మని. భోజనందగ్గిరే కొద్దిగా యీ సంగతి ఆవిడ చెవిని పడేసివున్నాడాయె. ఆవిడ వూరుకుని వూరుకుని చివరకు-'ఏమిటండీ చాదస్తం మరీనూ-ఎంగిస్లూ, చాకట్లూ' యివన్నీ ఎవరెక్కువారు నేను మీదగ్గర పాఠాలు నేర్చుకుంటే? అంటూ తొమ్మిదన్నరకు తెవిలి యింకా కొయ్యలా పుస్తకాలు పట్టుకు బసపుముందు రేసుకున్న భర్తను బ్రతిమాలుకు నే రీతిలో—

'అబ్బ! నిద్ర వస్తున్నదండీ!' అన్నది

శర్మకు నిజంగానే చిరాకువేసింది అది ముఖంలో కనుపించేసరికి భార్య కొంచెం తగ్గి 'పరే చెప్పండి - వింటాను' అన్నది లోకాన్ని వుద్ధరించేటట్లు.

శర్మ ముందర జమఅంటే రాబడి అని, ఖర్చు అంటే వ్యయమని-లెడ్జరుకాగితపు గళ్లలో ఎడమ చేతివైపు వ్యయమునీ కుడిచేతివైపు ఖర్చునీ బోధపరిచి వుదాహరణంగా—

'నేను వెయ్యిరూపాయలు తెచ్చానుకో-దాన్ని ఎక్కడవేస్తావ్?'

'ఎక్కడేమిటండి బ్యాంకులో వేసుకుంటూ ముగా హాయిగా' కొప్ప సలహా యిచ్చానను కుంది శర్మకు చిరాకు ఎత్తుకొచ్చింది దాన్ని అణుచుకుంటూ

'బ్యాంకు సంగతే నిన్నడగలేదు. ఆ డబ్బు యింట్లోకి రాంగానే ఏంచెయ్యాలి చెప్పు,'

ఆవిడ ఒక్కక్షణం ఆలోచించి ఏమనుకుందో ఏమో—

'ఎవంగళ్ నా కెంగుకు? మీరూ మామగారూ ఆలోచించుకుని ఏదోఒకటి చేసుకుంగుగాని. మధ్యన నా కెందుకీ అడిపెత్తనం!

శర్మ చుగ్గుగ్గా చూశాడు.

'ఇదేం వేళాకోళ మనుకుంటున్నావా? యీ పుస్తకంలో వెయ్యిరూపాయల రాబడిని ఎక్కడ చూపించాలో చెప్పు' అంటూ వురిమాడు కొద్దిగా చిన్నబుచ్చుకుంది పాపం.

'అదికాదండీ - వెయ్యి రూపాయలు మీ జీతమా - లేకపోతే వెచ్చిన అప్పా?'

'సరే - అప్పే తెచ్చాననుకో - వెయ్యిరూపాయల రాబడిని ఎక్కడ జమ వేస్తావు వెయ్యి.'

ఆమె వొణుకుతూ వొణుకుతూ ఖర్చుల కాలంలో వెయ్యిరూపాయలు 'పోస్టు' చేసింది.

'అబ్బబ్బ! - వెయ్యిరూపాయలు అప్పుతెస్తే అది జమా - ఖర్చా? ఈమారు ఆవిడక్కూడా చిరా కెత్తుకొచ్చింది. కోపంగా,—

'వెయ్యిరూపాయలు అప్పుతెస్తే అది జమ ఎట్లాగవుతుంది - అప్పు అప్పే - వడ్డితో పహా సుంజుతాడాయె అప్పిచ్చినవాడు. పోగా అంతా ఖర్చయేదేగా - ఖర్చులో వేస్తే ఏం?'

'శర్మ' పహానాన్ని వదులుకోకుండా, 'వెయ్యి రూపాయలు అప్పయినా సప్పయినా ప్రస్తుతానికి రాబడి కాబట్టి జమలో వెయ్యి. ఊ! అయిదువందల రూపాయు లెట్టి నీకో చీర తెచ్చాననుకో - అప్పుడెట్లా?'

'చాలైండి - ఎవరైనా వింటే నవ్విపోతారు. మీ రే సైకిలో ఏదో కొన్నాననుకోరాదూ!' నవ్వుతోంది వెటకారంగా

'అట్లాగే - పోనీ అయిదువందలు ఖర్చయింది-లెక్కవ్రాయి చూస్తాను.'

'పోనీండి. మీది మరీ విచిత్రం - ఖర్చయిన దాని కిక వ్రాసి ఏం ప్రయోజనమంట. వున్న దానిసంగతి చూసుకోక ఐనా యీ అర్థరాత్రి యీ అంకమ్మ శివాలేవిటి మీకు - నాకు నిద్ర రొస్తుంటే' వెళ్లిపోయి తలగడా సర్దుకుని ఒత్తిగిలింది ప్రక్కమీద 'ఛ! ఛ! ఏది తన బెట్టినా యింతే - జమా ఖర్చూ బోధపడలేదు మనిషికి' అంటూ శర్మ గొణుగుతూండగా ఒక్క కసురు కసిరింది 'జమాలేదు-ఖర్చూ లేదు' పడుకోండని

ఇటియోల్
ఆదర్శ క్రిమిసంహారిణి
పూతి నాశిని
క్రిమి నిర్మూలిని
హాయి నిచ్చును
విషసంబంధం కాదు

I·T·L

తయారించువారు
మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్
లాబొరేటరీ లిమిటెడ్,
మల్లేశ్వరం, బెంగుళూరు.

విక్రయ ప్రతినిధులు బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్,
పోస్ట్ బాక్స్ నెం. 63, మదరాసు.

B 2 2210